ప్రజల గుండెల్లో దేవుడు వైఎస్సార్

- వాడవాడలా వైఎస్‌కు ఘన నివాళి
- వర్ధంతి సందర్భంగా సేవా కార్యక్రమాలు


కామవరపుకోట : కొత్తూరు బస్టాండ్ వద్ద వైఎస్‌కు నివాళి


బుట్టాయగూడెం: ములగలంపల్లిలో భోజనం వడ్డిస్తున్న నాయకులు


జంగారెడ్డిగూడెం : వైఎస్ కాంస్య విగ్రహం నివాళి

జంగారెడ్డిగూడెం: ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి అమలు చేసిన రైతు బాంధవుడు, అపర భగీ రథుడు దివంగత సీఎం వైఎస్సార్‌ను ఉమ్మడి రాష్ట్ర ప్రజలంతా దేవుడిలా కొలుస్తున్నారని వైఎస్సార్ సీపీ చింతలపూడి నియోజకవర్గ కన్వీనర్ కంభం విజయరాజు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి జెట్టి గురునాథ రావు, మునిసిపల్ చైర్‌పర్సన్ బత్తిన లక్ష్మి అన్నారు. వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతిని జంగారెడ్డిగూడెం పట్టణం, మండలంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. అన్ని గ్రామాల్లోనూ వైఎస్ విగ్రహా లకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. విజ యరాజు, గురునాథరావు, లక్ష్మిలు ముఖ్య అతిథు లుగా పాల్గొని మాట్లాడారు. రాష్ట్రాన్ని స్వర్ణాంధ్ర గా మార్చిన మహోన్నత వ్యక్తి వైఎస్ అని కొనియా డారు. తండ్రిని మించిన తనయుడిగా జగన్‌మోహ న్‌రెడ్డి నవరత్నాలు ప్రవేశపెట్టి ప్రజా సంక్షేమానికి కృషి చేశారని తెలిపారు. శ్రీనివాసపురంలో పోల నాటి శ్రీనివాసరావు, మైసన్నగూడెంలో కుక్కల ధర్మరాజు ఆధ్వర్యంలో, జంగారెడ్డిగూడెం 4వ వా ర్డులో జెట్టి ఆదిత్య తదితరులు ఆధ్వర్యంలో పేద లకు దుప్పట్లు పంపిణీ చేశారు. పట్టణంలో ఆయా కూడళ్లలో వైఎస్ విగ్రహాల వద్ద నివాళులర్పిం చారు. పార్టీ పట్టణ, మండల కమిటీ అధ్యక్షులు కర్పూరం గుప్తా, ఓరుగంటి నాగేంద్ర, వైస్ చైర్మన్లు కంచర్ల వాసవి రత్నం, ముప్పిడి అంజి, గురజాల పార్థసారథి, కుక్కల ధర్మరాజు, ముప్పిడి శ్రీనివా సరావు, మల్లిసీడి బాబి, బత్తిన చిన్నా, టి.చంద్ర రావు, జెట్టి ఆదిత్య, పంతగాని వెంకన్న, చిటికెల అచ్చిరాజు, రామిశెట్టి హరిబాబు, కౌన్సిలర్లు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలంతా పాల్గొన్నారు.

సంక్షేమ సారథి వైఎస్సార్

కామవరపుకోట: పేదల సంక్షేమ సారథి వైఎస్ రాజశేఖరరెడ్డి అని పార్టీ నియోజకవర్గ కన్వీనర్ కం భం విజయరాజు అన్నారు. రాయాకుల సత్యనా రాయణ ఆధ్వర్యంలో స్థానిక కొత్తూరు బస్టాండ్ సమీపంలో వైఎస్ విగ్రహానికి విజయరాజు పూల మాలలు వేసి నివాళులర్పించారు. వైస్ ఎంపీపీలు తమ్మిశెట్టి గిరిజా, కనికెళ్ల రత్నకుమారి, జిల్లా మహిళ అధ్యక్షురాలు సరితా భాస్కర్ రెడ్డి, యడవల్లి సర్పం చ్ పొన్నాల అనిత, జిల్లా వైద్య విభాగం అధ్యక్షుడు కె.రామకృష్ణ, జిల్లా అంగన్‌వాడీ విభాగం అధ్యక్షు రాలు సాయిల స్వాతి, ఎంపీటీసీలు బొల్లు వెంకట సత్యనారాయణ, మేడంకి పద్మావతి, పాలిమేట్ల ప్ర శాంత్, బొప్పన చైతన్య, సర్పంచ్లు దేవరపల్లి రామ్మో హన్ రావు, దోరెపల్లి ధనలక్ష్మి, నార్ని సతీష్, సొసైటీ మాజీ అధ్యక్షులు సాయిన కనక రాజు, గుర్రాల రవి కుమార్, టౌన్ ప్రెసిడెంట్ నానాది సాగర్, కొమ్మిన నరేష, మల్లేష్, మేరుగు బాబురావు, ఉప్పలపాటి శ్రీనివాసరావు, ఘంటా భాస్కర్ రావు,వార్డు సభ్యు రాలు ప్రశాంతి, సిరిశెట్టి సిద్దిరాజు, రామన్నపాలెం పార్టీ అధ్యక్షులు ఉప్పలపాటి మోహన్ రావు, తాడి చర్ల గ్రామ పార్టీ అధ్యక్షులు మిడతా మారయ్య, మేడంకి చిన్న, బుజ్జి, సుబ్రహ్మణ్యం, జి.శ్రీను, సుబ్రహ్మణ్యం యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా నేత వైఎస్సార్

ప్రజల గుండెల్లో స్థిరాస్థాయిగా నిలిచిన ప్రజా నాయకుడు వైఎస్సార్ అని జెడ్పీటీసీ కడిమి రమేష్ అన్నారు. తడికలపూడిలో వైఎస్ విగ్రహం వద్ద ఆయన నివాళులర్పించారు. వైఎస్ సేవలను కొనియాడారు. పార్టీ శ్రేణులు పాల్గొన్నాయి.

చిరస్మరణీయుడు వైఎస్సార్

లింగపాలెం : ప్రతి పేదవారి గుండెల్లో దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి చిరస్మరణీయుడని జెడ్పీటీసీ వడ్లాని హరినాథ్‌రాజు, రాష్ట్ర లెబర్ వెల్ఫేర్ బోర్డు మాజీ వైస్ చైర్మన్ దయాల నవీన్ బాబు అన్నారు. వైఎస్ వర్ధంతి సందర్భంగా ధర్మా జీగూడెం, లింగపాలెం, ముడిచెర్ల, అయ్యపరా జుగూడెం, తోచలకరాయుడుపాలెం, భోగోలు, అన్నపనేని వారిగూడెం, వేములపల్లి తదితర గ్రామాల్లో వైఎస్‌కు నాయకులు పూలమాలలు వేసి నివాళుర్పించారు. లింగపాలెంలో పార్టీ మండల అధ్యక్షులు అన్నపనేని శాంతారావు ఆధ్వర్యంలో, ధర్మాజీగూడెంలో గ్రామ అధ్యక్షుడు ఉప్పలపాటి గోపి, ముడిచెర్లలో సీనియర్ నేత రావి కొండయ్య ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహాల వద్ద నివాళులరి ్పంచారు. లింగపాలెంలో శాంతారావు ఆధ్వర్యంలో రోగులకు పండ్లు, ధర్మాజీగూడెం గ్రామంలో లిడ్ క్యాప్ మాజీ డైరెక్టర్ సొంగా సందీప్ ఆధ్వర్యంలో పేదలకు దుస్తులు పంపిణీ చేశారు. మండల వైస్ ఎంపీపీ మట్టా సురేష్, లిడ్ క్యాప్ మాజీ డైరెక్టర్ సందీప్ మాట్లాడుతూ వైఎస్సార్ స్ఫూర్తిని ముం దుకు తీసుకెళ్లాలన్నారు. సొసైటీ మాజీ చైర్మన్ ఉప్పలపాటి వరప్రసాద్, పార్టీ ముఖ్యనేత ముసునూరి వెంకటేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్య దర్శి మోరంపూడి జగన్, సర్పంచ్‌లు తగరం హేమలత, ఇనుగంటి రాజేష్‌బాబు, చలగుళ్ల రవి బాబు, తాడేపల్లి శాంతరావు, ప్రసాద్, యూత్ మండల అధ్యక్షుడు చీదరాల ప్రసాద్, పార్టీ నాయకులు బి.ప్రభాకరెడ్డి, ఓబిళ్లనేని ప్రభాకరావు, పి.వేమనరెడ్డి, భూపతి పుల్లయ్య, బేతిన మదు, నూతలపాటి శ్రీను, మేకల రాజు, గణేష్, కొప్పుల వెంకటేశ్వరరావు, శావా రాజేష్, ముళ్లపూడి సుమ న్, షేక్ పీరావలి, వడ్లాని ప్రమోద్, తాళం రవికి షోర్, కాకాని తదితరులు పాల్గొన్నారు.

పేదల మదిలో వైఎస్సార్ స్థానం సుస్థిరం

బుట్టాయగూడెం: పేదల అభివృద్ధికి ఎనలేని కృషి చేసి, వారి మదిలో చిరస్థాయిగా నిలిచిపోయిన వ్యక్తి వైఎస్ రాజశేఖరరెడ్డి అని మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు అన్నారు. దివంగత సీఎం వైఎస్ వర్ధంతి కార్యక్రమం మండలంలో వాడవాడలా వైఎస్సార్‌సీపీ శ్రేణులు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. బుట్టాయగూడెంలో ఆరేటి కాంప్లె క్ ఎదురుగా ఉన్న వైఎస్సార్ విగ్రహానికి బాల రాజు పూల మాలలు వేసి ఘన నివాళులర్పించా రు. ప్రభుత్వాస్పత్రిలో రోగులకు పాలు, పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. పార్టీ సీనియర్ నాయ కులు ఆరేటి సత్యనారాయణ, జిల్లా కార్యదర్శి సయ్యద్ బాజీ, జెడ్పీటీసీ మొడియం రామతులసి, వైస్ ఎంపీపీ గగ్గులోతు మోహన్‌రావు, సర్పంచ్‌లు తెల్లం వెంకాయమ్మ, పొడియం లక్ష్మి, బన్నే బుచ్చి రాజు, కుంజా వెంకటేశ్వరావు, ఉయికే బొజ్జి, మా ల్చి వెంకన్నబాబు, జోడే సత్య దుర్గాప్రసాద్, యు వజన విభాగం జిల్లా ఉపాధ్యక్షులు బగ్గి దినేష్, కలగర నాని, కోఆప్షన్ మెంబర్ షేక్ సయ్యద్ బాజీ, నాయకులు యాంద్ర రవి, కుక్కల లక్ష్మణ రావు, పూనెం కృష్ణ, నక్కా శివాజీ పాల్గొన్నారు.

రైతు బాంధవుడు వైఎస్సార్

రైతు బాంధవుడు దివంగత సీఎం రాజశేఖరరెడ్డి అని పార్టీ రాష్ట్ర కార్యదర్శి, మచిలీపట్నం పార్లమెం ట్ పరిశీలకులు జెట్టి గురునాథరావు, మాజీ ఎమ్మె ల్యే తెల్లం బాలరాజులు అన్నారు. జీలుగుమిల్లి మం డలం ములగలంపల్లిలో పార్టీ సీనియర్ నాయ కులు, మాజీ సొసైటీ అధ్యక్షుడు గంటసాల గాంధీ ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన షెడ్‌ను ప్రారంభించారు. పేదలకు అన్నసమా రాధన నిర్వహించారు. ఈస్ట్ ఎడవల్లి సర్పంచ్ పి.అ నిత, పార్టీ మండల కన్వీనర్ చందా ప్రసాద్, జిల్లా నాయకులు బోదా శ్రీనివాసరెడ్డి, జెడ్పీటీసీ మల్లం వసంతరావు, నాయకులు బూరుగు ప్రేమ్‌కుమార్, ఉప్పల రాంపండు, ముప్పిడి శ్రీనివాస్‌పాల్గొన్నారు.

వాడవాడలా వైఎస్‌కు ఘన నివాళి

టి.నర్సాపురం: వైఎస్ వర్ధంతి కార్యక్రమాలు వాడ వాడలా ఘనంగా నిర్వహించాయి. టి.నర్సాపురం , మక్కినవారిగూడెం, తెడ్లెం, బొర్రంపాలెం తదిత గ్రామాల్లో వైఎస్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైఎస్ ప్రజలకు చేసిన కృషిని గుర్తుచేసుకున్నారు. తెడ్లెంలో పేదలకు ఆర్థిక సాయం అందించారు. పార్టీ కన్వీనర్ శ్రీను రాజు, జిల్లా రైతు విభాగం అధ్యక్షుడు వాసిరెడ్డి మధు, సొసైటీ మాజీ చైర్మన్లు దేవరపల్లి ముత్తయ్య, కాల నీడి సుబ్బారావు, సర్పంచ్ సునంద, ఎంపీటీసీ బాలయ్య, దాకారపు సూరిబాబు, ఉమ్మడి సాయి తేజ, సీతారాం ప్రసాద్, కటకం మల్లయ్య, మాధం శెట్టి మల్లయ్య నల్లూరి శ్రీనివాస్, రాంబాబు, జీసీబీ శ్రీను, నార్లపాటి దుర్గారావు,కనిపెడ నాగే శ్వరరావు, మక్కిన వెంకట గోపాలరావు, మంద లపు మూర్తి, దేవరపల్లి జయబాబు, మక్కిన పూర్ణ చంద్రరావు, ఆకుల శ్రీను, గాది నరసింహారెడ్డి, బండి వెంకట సుబ్బారావు, కొనకళ్ల సర్వేశ్వర రావు, పళ్ల రమేష్, తోట రమేష్, గంగాధర్, రాజ బోయిన రమేష్, గుండె పాండురంగ పాల్గొన్నారు.

వైఎస్‌కు భారతరత్న ప్రకటించాలి

కొయ్యలగూడెం: దివంగత సీఎం వైఎస్ రాజశేఖర రెడ్డికి భారతరత్న పురస్కారం ప్రకటించాలని వైఎ స్సార్‌సీపీ జిల్లా అధికార ప్రతినిధి దాసరి విష్ణు పేర్కొన్నారు. రాజవరంలో వైఎస్ విగ్రహం వద్ద ఎస్‌కే విశ్వనాథ్ ఆధ్వర్యంలో జరిగిన వర్ధంతిలో ఆయన జెడ్పీటీసీ దాసరి శ్రీలక్ష్మితో కలిసి పాల్గొన్నా రు. బయ్యనగూడెంలో మండల కన్వీనర్ తుమ్మల పల్లి గంగరాజు కన్వీనర్ బాలం వెంకటరామయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మాట్లా డారు. కొయ్యలగూడెంలో నూకల రాము ఆధ్వర్యం లో వైఎస్ విగ్రహానికి ఎంపీపీ గంజిమాల రామా రా వు, పార్టీ శ్రేణులు నివాళులర్పించారు. గవరవరం లో గ్రామ కన్వీనర్ సీమకుర్తి సత్యనారాయణ, మం డల ఉపాధ్యక్షుడు బిరుదు గడ్డ ప్రేమ్, అంకాల గూ డెంలో మోపిదేవి వాసు, తాడిగడప రామకృష్ణ, ఎం ఎన్ని పేటలో తేలే శ్రీను, చిడిపి వెంకట్రావు, ఎర్రం పేటలో రాఘవ రాజు సాయి, ఎంపీటీసీ నారా అన్నపూర్ణ, సీతంపేటలో సొసైటీ మాజీ అధ్యక్షులు తోట జయబాబు, మధ్యాహ్నపు యేసు, బోడిగూ డెం లో వాసుబోయిన సత్యనారాయణ, తేలే నాగ భూషణం, గంగవరంలో కంచర్ల సత్యనారాయణ, కుర్‌ర నాగబాబు, కుంతలగూడెంలో కన్నాబత్తుల బాలస్వామి, బొలెపో సుధాకర్, వేదాంతపురంలో దండా బత్తుల ఖగన్, వరదా రెడ్డి, సరిపల్లిలో మ ట్టా సత్యనారాయణ, బండి గంగారత్నం, పొంగు టూరులో పసుపులేటి రాంబాబు, గేలం శ్రీను, అ చ్యుతాపురంలో ముమ్మిడి రాంబాబు, చిన్నం ప్రేమ్ కుమార్, దిప్పకాయలపాడులో నూనె నాగు, షేక్ నాగూర్, గొల్లగూడెంలో గొడ్డటి నాగేశ్వరరావు, గిద్దె సూర్యచంద్రం ఆధ్వర్యంలో వైఎస్‌కు నివాళులర్పిం చారు. నరసన్నపాలెం, రామానుజపురం, గంగన్న గూడెం, చొప్ప రామన్నగూడెం, కన్నాపురం గ్రామా ల్లోనూ వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించారు.

దివంగత నేతకు ఘన నివాళి

పోలవరం రూరల్ : దివంగతనేత వైఎస్ రాజశేఖర రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిం చారు. స్థానిక వైద్య శాలలో రోగులకు పండ్లు పం పిణీ చేశారు. పోలవరంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బుగ్గా ము రళీకృష్ణ, ఎంపీపీ సుంకర వెం కటరెడ్డి, జెడ్పీటీసీ కవులు హేమకుమారి, గూటా లలో జనరల్ సెక్రట రీ సుంకర కొండబాబు, ఎం పీటీసీ జగపాటి హరిరామకృష్ణ, జల్లెపల్లి శివరామ కృష్ణ, కర్రిబండి శ్రీ ను, కొత్తపట్టిసీమలో మైగాపు దుర్గాప్రసాద్, చే గొండిపల్లిలో సర్పంచ్ జారం సీతారామలక్ష్మి, ప్రగడపల్లిలో ఎంపీటీసీ జాపర్తి మోహనరావు, కొరమా టి రాజేందప్రసాద్, వింజ రంలో సర్పంచ్ కొక్కిర వెంకటలక్ష్మి, ఎంపీటీసీ సి.చిట్టెమ్మ, ఎల్అండ్‌డీ పేటలో ఇల్లా కళ్యాణ్, మారగాని పోసి తదితరులు వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించారు. పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

కుక్కునూరులో నివాళి

కుక్కునూరు: స్థానిక ప్రధాన సెంటర్‌లోని మహా నేత వైఎస్ విగ్రహానికి పూలమాలలు వేసి నాయ కులు నివాళులర్పించారు. పథకాలతో పేదలను ఆదుకున్న తీరును గుర్తు చేసుకున్నారు. వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు తాండ్ర రాజేష్, నాయ కులు రావు వినోద్, కుచ్చర్లపాటి నరసింహరాజు, కుచ్చర్లపాటి కృష్ణంరాజు, రావి మధు, జక్కం నాగే శ్వరావు, మల్లెల చంటి నాయుడు, కుండా సూరి, పగిళ్ల అల్లేష్, చేకూరి రమణరాజు, వేల్పుల రవి, నాగుల్ మీరా తదితరులు పాల్గొన్నారు.

పేదల గుండె చప్పుడు వైఎస్సార్

మాజీ హోం మంత్రి వనిత


పంగిడిగూడెంలో వృద్ధులకు అన్నం వడ్డిస్తున్న మాజీ హోం మంత్రి వనిత

ద్వారకాతిరుమల: ఆరోగ్యశ్రీ ద్వారా వైద్యం చేయించుకున్న ప్రతి పేదవాడి గుండె చప్పుడులో దివంగత సీఎం డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి చిర స్మరణీయంగా ఉన్నారని మాజీ హోం మంత్రి తానేటి వనిత అన్నారు. మండలంలోని ద్వారకా తిరుమల, పంగిడిగూడెం గ్రామాల్లో వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమాలను మంగళవారం నిర్వహిం చారు. వైఎస్ విగ్రహాలకు వనిత పూలమాలలు వేసి నివాళులర్పించారు. పంగిడిగూడెంలో పెదబాబు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన భారీ అన్నదాన కార్యక్రమాన్ని వనిత ప్రారంభించి, వృ ద్ధులకు స్వయంగా అన్నం వడ్డించారు. చివరి శ్వాస వరకు పేదల సంక్షేమానికి వైఎస్సార్ కృషి చేశారని, ఆయన బాటలోనే సంక్షేమ పాలన అం దించిన ఘనత జగనన్నకే దక్కిందని వనిత వివ రించారు. కూటమి అబద్ధపు హామీలను నమ్మి ఓట్లు వేసిన ప్రజలు ఇప్పుడు బాధపడుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నేతలు పెద్దిరెడ్డి జ్యోతి శ్రీనివాస్, పోల్కంపల్లి అనీల్, పాకలపాటి త్యాగ భీమేశ్వరరావు, యాచమనేని నాగేశ్వరరావు, చెలికాని బుల్లియ్య, గోపా నాగేశ్వరరావు, దాసరి రాంబాబు, దాసరి ఏసురత్నం, వామిశెట్టి పరమే శ్వరరావు, మానుకొండ ప్రసాద్, షేక్ మస్తాన్ బాషా, మల్లిపూడి నాగమణి, చిలకా సతీష్, పెద్ది రెడ్డి నాగేశ్వరరావు, తాండ్ర రమేష్ బాబు, మానుకొండ కన్నయ్య, కేవీఆర్, మానుకొండ సుబ్బారావు, భీమయ్య, అచ్యుత ఏసుబాబు, ఉక్కుర్తి వెంకట్రావు, రుద్ర శివ, చిలుకూరి చంద్రం , దూలపల్లి ప్రసాద్, చిలుకూరి నాగ, పొంగులేటి నాగేశ్వరరావు, బుసనబోయిన నాగరాజు, బొంతు శ్రీను, అంబటి చిన్న, బసివిరెడ్డి వెంకట్రామయ్య, ప్రత్తిపాటి యోహాను, కిలారపు రుక్మిణీనాథ్ (చిన్న), మార్గాని చిట్టియ్య, గుమ్మడి వెంకట్రావు, గోగులమూడి రాంబాబు, మద్దాల శివ, దంప నబోయిన మురళి, అగ్గియ్య తదితరులున్నారు.


జంగారెడ్డిగూడెం : శ్రీనివాసపురంలో దుప్పట్లు పంపిణీ


కామవరపుకోట : తడికలపూడిలో వైఎస్‌కు నివాళి


లింగపాలెం : పీహెచ్‌సీలో పండ్లు పంచుతున్న నాయకులు


లింగపాలెం : ధర్మాజీగూడెంలో దుస్తులు పంపిణీ


టి.నర్సాపురం : వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులు


కొయ్యలగూడెం : వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమం


పోలవరం రూరల్ : వైద్యశాలలో పండ్లు పంపిణీ


కుక్కునూరు : మహానేతకు నివాళులర్పిస్తున్న దృశ్యం

సంక్షేమ ప్రదాత వైఎస్సార్


చింతలపూడి : ఫైర్ స్టేషన్ సెంటర్ వద్ద వైఎస్‌కు నివాళి


చింతలపూడి : ప్రభుత్వాసుపత్రిలో పండ్లు పంపిణీ


వేలేరుపాడు : భూదేవిపేటలో వైఎస్‌కు నివాళి

చింతలపూడి: సంక్షేమ ప్రదాత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి అని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ కన్వీనర్ కంభం విజయరాజు అన్నారు. పార్టీ మండల అధ్యక్షుడు ఎస్ రమేష్‌రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. విజయరాజు, జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు కేసరి సరితా విజయభాస్కర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షురాలు జగ్గవరపు జానకిరెడ్డి, రాష్ట్ర పంచా యతీరాజ్ విభాగం కార్యదర్శి మల్నీడి బాబ్జి, జెడ్పీటీసీ ఎం నీరజా సుధాకర్, ఎంపీపీ బి.రాంబాబు నాయక్‌లు వైఎస్ విగ్ర హానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పాత బస్టాండ్ సెంటర్‌లో పేదలకు అన్నదానం చేశారు. తాండ్ర రామకృష్ణారా వు, కలకొండ రామారావు, గుత్తా కిషోర్, కె.దినేష్‌రెడ్డి, గోలి శరత్‌రెడ్డి, ఎస్ భరత్‌రెడ్డి, సీచ్ శ్రీనివాసరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, వెం పా కృష్ణ, బుల్లా దాసు, గొంది రాజు, గోవర్ధనరెడ్డి పాల్గొన్నారు.

- యర్రంపల్లిలో జానకిరెడ్డి, చింతంపల్లిలో సర్పంచ్ తాండ్ర రామకృష్ణారావు వైఎస్‌కు నివాళులర్పించారు. సీతానగరంలో మండల పరిషత్ చీఫ్ విప్ కలకొండ రామారావు, ప్రగడవ రం, రేచర్ల, యండపల్లి, యర్రగుంటపల్లి, రాఘవాపురం, పోతునూరులో వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించారు.

వైఎస్సార్‌సీపీ చింతలపూడి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు కొప్పుల నాగేశ్వరరావు, బొడ్డు వెంక టేశ్వరరావు, సీహెచ్ జ్ఞానారెడ్డి, త్సల్లాబత్తుల శ్రీనివాసరావు, కె.చండీప్రియ, వైఎస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివా ళులర్పించారు. ఫైర్‌స్టేషన్ సెంటర్, మారుతీనగర్ సెంటర్లలో వైఎస్‌కు నివాళులర్పించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగు లకు పండ్లు పంచారు. నాయకులు కొప్పుల నాగేశ్వరరావు, విద్యాసాగర్, మాగసాని గురుబ్రహ్మం, ఆతుకూరి సుబ్బారా వు, ఎస్ కాంతారావు, ఎం ఇమ్మానియేలు, మిరియాల దిలీ ప్, ఎస్ దుర్గారావు, గొట్టాపు బాబు, బి.చెంచమరాజు, రామ రాజు నాయక్, బండారు గోపి, ఎండీ జిలాని, కె.ఏలియ, సొంఠి ఖన్నా , పేర్రాజు, డోకల రాము, రహీమ్, గోల్కొండ సురేష్, కె.వెంకటేశ్వర్రావు, ప్రకాష్, గోలి చంద్రశేఖర్‌రెడ్డి, మాధవరెడ్డి, అజయ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్ ఆశయ సాధనకు కృషి

వేలేరుపాడు: మాజీ సీఎం వైఎస్ ఆశయాన్ని సాధిద్దామని వైఎస్సార్‌సీపీ నాయకులు పేర్కొన్నారు. ఎర్రబోరు, భూదేవి పేట గ్రామాల్లో వైఎస్ విగ్రహానికి క్షీరాభిషేకం చేశారు. జెడ్పీ టీసీ గుజ్జా రామలక్ష్మి, ఎంపీపీ దేవి, వైస్ ఎంపీపీ మేడవరపు ఉదయశ్రీ, సర్పంచ్‌లు కట్టి ఉదయ్‌కిరణ్, లక్ష్మణ్, నాయకు లు గుద్దేటి భాస్కర్, ఎస్కే షౌకత్ హుస్సేన్, మేడవరపు బు చ్చిబాబు, కొలూరి సత్తిరాజు, జార్జి బిక్షం, ఆరిఫ్, అఫ్రోజ్, చక్రి, కురిమెళ్ల రమేష్, మోసిన్, జాకిర్ పాల్గొన్నారు.

క్లుప్తంగా

హామీల అమలు కోరుతూ ఉద్యమం

జంగారెడ్డిగూడెం: కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలు అమలయ్యే విధంగా ఉద్యమం చేపట్టనున్నట్టు ఐఎఫ్‌టీ యూ జిల్లా అధ్యక్షుడు కేవీ రమణ తెలిపారు. సోమవారం ధర్మన్న స్మారక భవనంలో జంగా రెడ్డిగూడెం డివిజన్, ప్రైవేటు, ఎలక్ట్రికల్ వర్క ర్స్ యూనియన్ కమిటీ సమావేశం యూని యన్ అధ్యక్షులు తీయ్యాల గణేష్ అధ్యక్షత నిర్వహించారు. రమణ మాట్లాడుతూ ఈ నెల14న నిడదవోలులో నిర్వహించే భవన నిర్మాణ కార్మికుల జనరల్ బాడీ సమావేశంలో ఉమ్మడి జిల్లా స్థాయి విస్తృత నిర్మాణ జరుగు తుందని తెలిపారు. తాపీ, కార్పెంటర్, పెయిం టర్, ఎలక్ట్రిషన్ ప్లంబర్ తదితర 33 రకాల నిర్మాణ కార్మికులు హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు. యూనియన్ నాయకులు కోట శివకృ ష్ణ, బాలిన ధర్మరాజు, ఎరుబండి వీర్రాజు, తారిపిరెడ్డి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వరి చేలకు అగ్గి తెగులు

కామవరపుకోట: వరిలో వచ్చు అగ్గి తెగులు నివారణకు ట్రై సైక్లోజిల్ పిచికారి చేయాలని మండల వ్యవసాయ శాఖ అధికారి డి.ముత్యా లరావు తెలిపారు మంగళవారం కామవరపు కోట గ్రామంలో పొలం పిలుస్తుంది కార్య క్రమం నిర్వహించారు. ఏఓ ముత్యాలరావు రైతులతో కలిసి వరి పంట పొలాలను పరిశీ లించారు. ప్రస్తుతం వాతావరణానికి వరి పొలాల్లో ఎక్కువగా కనిపిస్తోన్న అగ్గి తెగులు నివారణకు ట్రై సైక్లోజోల్ 120 గ్రాములను 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలని సూచించారు. వరిలో అక్కడక్కడా కనిపిస్తున్న పొడ తెగులు నివారణకు హెక్సా కొనజోల్ 200 మిల్లీ లీటర్లు ఒక ఎకరానికి 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలన్నారు. కార్యక్రమంలో పశువర్ధక శాఖ డాక్టర్ వి.ఆదిత్య ప్రస్తుతం పశు వులకు వ్యాధులు రాకుండా టీకాలు వేస్తున్నా మని, గడ్డి విత్తనాలు రాయితీపై సరఫరా చేస్తు న్నామని చెప్పారు. కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

రాజవరంలో అగ్నిప్రమాదం

కొయ్యలగూడెం: రాజవరం గ్రామంలో సంభ వించిన అగ్ని ప్రమాదంలో ఓ కుటుంబం నిరా శ్రయులైంది. రెవెన్యూ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. మంగళవారం ఉదయం దుగ్గిరాల రామారావు ఇంటిలో ఆయన కుమార్తె భవాని వంట చేస్తుండగా గ్యాస్ సిలిం డర్ ట్యూబ్ ఊడిపోవడంతో మంటలు వ్యాపిం చాయి. ఇంటిలో ఉన్న సుమారు రూ.5 లక్షలు విలువైన సామగ్రి దగ్ధమైంది. అగ్నిమాపక కేం ద్రానికి ఫోన్ చేసినప్పటికీ సకాలంలో చేరుకో లేదని గ్రామస్తులు ఆరోపించారు.

13న మెగా లోక్ అదాలత్

చింతలపూడి : స్థానిక జూనియర్ సివిల్ కోర్టు లో సెప్టెంబర్ 13న నిర్వహించే మెగా లోక్ అ దాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని జూని యర్ సివిల్ జడ్జి సీహెచ్ మధుబాబు అన్నారు. దీనిపై మంగళవారం కోర్టు ఆవరణలో పోలీస్ అధికారులతో జడ్జి అవగాహనా సమావేశం ని ర్వహించారు. క్రిమినల్, సివిల్, బ్యాంకు రికవ రీ, చెక్ బౌన్స్, బీఎస్ఎన్ఎల్ రికవరీ, కుటుంబ తగాదాలు, మనోవర్తి, ప్రామిసరీ నోట్ కేసులు పరిష్కారం చేసుకోవచ్చన్నారు. సీఐ బి.వెంకటే శ్వరరావు, ఎస్సైలు, కోర్ట్ కానిస్టేబుళ్లు, సూప రింటెండెంట్ పి.గుర్వి నాయుడు పాల్గొన్నారు.

నిధులు కేటాయించాలి

బుట్టాయగూడెం: మండలంలోని ప్రతి పం చాయతీకి ఎస్ఆర్ఈజీఎస్ నిధులు కేటాయిం చి, అభివృద్ధి పనులు చేపట్టాలని సర్పంచ్‌లు ఎంపీడీఓ కె.జ్యోతిని కోరారు. మంగళవారం సాయంత్రం సర్పంచ్‌ల బృందం ఎంపీడీఓను కలిశారు. పంచాయతీల్లో రోడ్లు, ఇతర పనులు జరిగేలా సహకరించాలని కోరారు. ప్రతినెలా వృద్ధులు, వికలాంగులకు ఇచ్చే పింఛను పంపి ణీ కార్యక్రమంలో కూటమి నాయకులకే తప్ప తమకు, ఎంపీటీసీలకు కనీస సమాచారం ఇవ్వడంలేదని ఆరోపించారు. రేషన్ స్మార్ట్ కార్డుల పంపిణీ సమాచారం కూడా తమకు ఇవ్వడంలేదని సర్పంచ్‌లు తహసీల్దార్ పీవీ చలపతిరావు దృష్టికి తీసుకెళ్లారు.

సమావేశం వాయిదా

మంగళవారం మధ్యాహ్నం ఏర్పాటుచేసిన బుట్టాయగూడెం మండల పరిషత్ సమావేశా నికి ఎంపీటీసీలు హాజరుకాలేదు. తమకు సరై న ప్రాధాన్యత ఇవ్వడంలేదని సర్పంచ్‌లు కూ డా హాజరుకాలేదు. దీంతో సమావేశం వాయి దా వేశామని ఎంపీడీఓ జ్యోతి తెలిపారు.

సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

జంగారెడ్డిగూడెం: ఆయిల్‌పామ్ కార్మికుల సం క్షేమానికి బోర్డు ఏర్పాటు చేయాలని వ్యవ సాయ కార్మిక సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు పి.రామకృష్ణ కోరారు. మంగళవారం స్థానిక యూటీఎఫ్ భవనంలో టి. సత్యనారాయణ అధ్యక్షతన ఆయిల్‌పామ్ కార్మిక సంఘం మహాసభ జరిగింది. జంగారెడ్డిగూడెం, చింత లపూడి,టీ నర్సాపురం, జీలుగుమిల్లి, ద్వారకా తిరుమల, లింగపాలెం, కామవరపుకోట 150 మంది పామాయిల్ కార్మికులు పాల్గొన్నారు.

భారీ అన్నసమారాధన

ద్వారకాతిరుమల: గణేష్ నవరాత్రి ఉత్స వాలను పురస్కరించుకుని స్థానిక పోలీస్‌స్టేషన్ సమీపంలో మంగళవారం భారీ అన్నసమారా ధన ఏర్పాటుచేశారు.

ప్రమాణస్వీకారం

టి.నర్సాపురం: సహకార సంఘ చైర్మన్‌గా మాజీ సర్పంచ్ సోంబాబు మంగళవారం ప్రమాణ స్వీకారం చేశారు. డైరెక్టర్లుగా ఎంవీ రామారావు, ఉయ్యూరు నాగమణి బాధ్యతలు చేపట్టారు. సంఘ సీఈఓ అగస్టీన్ వారితో ప్రమాణ స్వీకారం చేయించారు.